# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

ఆదివారం 09 జూన్ 2024 | పేజీలు : 04


## కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి

– మర్యాదపూర్వకంగా స్వాగతం పలికిన ఆలయ అర్చకులు



రాయచోటి, జూన్ 8, ప్రభాతవార్త: విజయవాడలోని కనక దుర్గమ్మ తల్లిని శనివారం రాయచోటి తెదేపా ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇచ్చిన తీర్థ ప్రసాదాలు ఆయన అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడు వర్షాలు బాగా కురిసి రైతులంతా సుభిక్షంగా ఉండాలని అలాగే కుల మతాలకు అతీతంగా అన్నమయ్య జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నానన్నారు. తనకు ఓట్లేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ ఆ దుర్గమ్మ తల్లి చల్లగా చూడాలని కోరుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మండిపల్లి అభిమానులు పాల్గొన్నారు.

## రాముడు గెలవడంతో మొక్కులు తీర్చుకున్న నాయకులు, ప్రజలు

రామాపురం, జూన్ 8, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా తరుపు రాయచోటి టీడీపీ ఎమ్మెల్యేగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గెలుపొందాలని తమ కోరికలు నెరవేరాయని శనివారం రాచపల్లి పంచాయతీ గంగనేరులోని మస్తాన్ వలీ దర్గాలో మండల తెదేపా యువత సెక్రటరీ షేక్ ఖాసీం పీరా, పార్టీ ఆయకులు కార్యకర్తలు, అభిమానులు, నల్లగుట్టపల్లి పంచాయతీ బీసీ కాలనీకి చెందిన తెదేపా నాయకులు గంజి ఆంజనేయ స్వామి సన్నిధిలో టీడీపీ శాసన సభ్యులకు ఒక్కొక్కరికి ఒక్కో టెంకాయ చొప్పున 101 టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ప్రజలు తమ మొక్కులను తీర్చుకున్నామన్నారు.

## నేటి రామాపురంలో మహాభారత యజ్ఞం



రామాపురం, జూన్ 8, ప్రభాతవార్త: మండల కేంద్రమైన రామాపురంలో ఏటా మహాభారత యజ్ఞాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా మహాభారత యజ్ఞాన్ని నిర్వహించేందుకు శనివారం మహాభారత యజ్ఞానికి అంకుర్పాణ చేశారు. పంచ పాండవులు, ద్రౌపదీ మాత, పోతుల రాజు వంటి విగ్రహాలు రామాపురంలోని చుట్టుపక్కల గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. మహాభారత యజ్ఞాన్ని 18 రోజుల పాటు నిర్వహిస్తారు. పగలు సమయంలో హరికథ రూపంలో రాత్రుల వేళల్లో మహాభారత యజ్ఞాన్ని డ్రామాల ద్వారా కళాబృందాలు వినిపించనున్నారు. మహా భారత యజ్ఞ కమిటీ సభ్యుడైన మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ మద్దిరేవుల రమేష్‌రెడ్డి స్థానిక సర్పంచ్ అయోధ్యపురం నాగభూషణ్‌రెడ్డి సహకార సంఘం అధ్యక్షుడు ఎ.పెద్దిరెడ్డి, భక్తవత్సలరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి, నారాయణ తదితరులు మహాభారత యజ్ఞ ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్నారు. మహాభారత యజ్ఞ ం జరుగుతున్న రోజుల్లో మధ్యాహ్నం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. మహాభారత యజ్ఞానికి అందరూ సహకరించాలని మహాభారత యజ్ఞం కమిటీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి తెలిపారు.

## రద్దయిన ఎస్సీల పథకాలను తక్షణమే పునరుద్ధరించాలి



బద్వేలు అర్బన్, జూన్ 8 ప్రభాతవార్త : ఎస్సీలకు సంబందించి రద్దయిన పథకాలను తక్షణమే పునరుద్దరించాలని ఏపీ నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇందుకు తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల అభివృద్ధికై ఏర్పాటు చేసిన 28 పథకాలు రద్దయ్యాయని, వాటిని తిరిగి పునరద్దురించి వాటి ద్వారా దళితుల అభివృద్ధికి కృషిచేయాలని, అలాగే దళితులకు సంబంధించి ఎస్సీ కార్పోరేషన్‌ను తిరిగి పునరుద్దరించి వాటి ద్వారా రుణాలు మంజూరు చేయుటకు కృషిచేయాలని కోరారు. అలాగే ఎస్సీ పిల్లలు ఉన్నత ఉద్యోగలకు పోవుటకు అంబేద్కర్ స్టడీ సెంటర్ ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పోరేషన్‌కు నిధులు కేటాయించి వారి అభివృద్ధికి నూతన ప్రబుత్వం సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య, రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమాఖ్య మాజీ ఉపాధ్యక్షులు పెదుళ్లపల్లె శిఖామణి, దళిత సీనియర్ నాయకులు బి.కేశవయ్య, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు మునెయ్య, అంబేద్కర్ ఆశయన సాధన సమితి నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### అంజన్నకు మొక్కు తీర్చుకున్న టీడీపీ అభిమాని

సంబేపల్లె, జూన్ 8, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గెలవడంతో రాముడి అభిమాని పోరుమల్లు గుట్టపల్లి ఆంజనేయస్వామికి 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. శనివారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పెరుమల్లు వెళ్లి తన మొకులు చెల్లించుకున్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాగేశ్వర్ నాయుడు, నారా ప్రభాకర్ నాయుడు, రేపన శివప్రసాద్, ఎంపీటీసీ రామరాజ్, నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటమితో మెత్తబడ్డ వైకాపా

## ఫుల్‌జోష్‌లో టిడిపి, జనసేన, బిజెపి

మదనపల్లె, జూన్ 8 ప్రభాతవార్త : నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా మెత్తబడిపోయింది. ఎన్నికల ఫలితాల రోజు నుంచి వైకాపా నాయకులు ఎక్కడున్నారో కూడా తెలియడం లేదు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు ఫుల్‌జోష్‌లో ఉంటున్నాయి. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఊహించని విధంగా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో జనసేన, తెలుగుదేశంపార్టీలు గెలుపొందడంతో ఉమ్మడి కూటమి నాయకుల్లో ఉత్సాహం తగ్గడం లేదు. గత నాలుగు రోజులుగా నియోజకవర్గం నలుమూలల సంబరాలే..సంబరాలు అంటూ కార్యకర్తల్లో జోష్ నింపుకొంది. నేడు ఆదివారం సాయంత్రం కేంద్రంలో ప్రధానిమంత్రిగా మూడవ పర్యాయం నరేంద్రమోడీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రధాని ప్రమాణ స్వీకారానికి పెద్దఎత్తున అధి నాయకులు తరలి వెలుతున్నారు. రాష్ట్రంలో 12న బుధవారం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర నలమూలల నుంచి అన్ని నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలతో పాటు రెండవ క్యాడర్ నాయకులు తరలి వెలుతున్నారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కనివిని ఎరగని విధంగా విజయవాడ సమీపంలోని గన్నవరం ఏయిర్‌పోర్టు కేసరిపల్లె ఐటి పరిశ్రమ వద్ద ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే అన్నమయ్య జిల్లాతో పాటు చిత్తూరుజిల్లాలోని ఎమ్మెల్యేలు అధినేత చంద్రబాబు నాయుడును కలసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఎన్నికల్లో ఓటమి తరువాత వైకాపా నాయకులు అధినాయకులు, మండలస్థాయి నాయకులు, కార్యకర్తలను కలసిన పాపాన పోలేదు. ఇకనైనా కార్యకర్తలను కలసి వారికి మనోధైర్యం నింపాలని పలువురు మండల వైకాపా నాయకులు కోరుతున్నారు. ఒక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఊసేలేదు. ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఘోరంగా ఓటమి చెందిన మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు.

**మున్సిపల్ కమిషనర్ సారూ..**

# పార్కును కాస్త సందర్శించండి





- రూ.1.53కోట్లతో మున్సిపల్ పార్కు నిర్మాణం
- నాలుగు నెలలకే విరిగిపోయి ఓపెన్ జిమ్ పరికరాలు
- ఎండిపోతున్న మొక్కలు
- అసౌకర్యాలతో బాత్‌రూంలు
- పార్కులో కానరాని సౌకర్యాలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

రాయచోటి, జూన్ 8, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాలోని రాయచోటి టౌన్ కొత్తపేట రామాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన మున్సిపల్ పార్కు అసౌకర్యాల నడుమ నడుస్తుందని పార్కుకు నిత్యం వచ్చే ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం రూ.1.53కోట్లు పెట్టుబడితో పార్కును ఏర్పాటు చేయడంతో అందులో ఎలాంటి అసౌకర్యాలు ప్రజలకు లేవని కనీసం వాకింగ్ వచ్చే వారికి బాత్‌రూం సైతం అసౌకర్యంగా ఉందని బాత్‌రూంలు నిర్మించి అందులో అపరిశుభ్రంగా ఉంచడం జరుగుతుందని పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కులో కాసేపు వాకింగ్ అనంతరం తమకు బాత్‌రూం వస్తే ఎక్కడికి వెళ్లాలంటూ మహిళలతో పాటు పురుషులు కూడా ఆరోపిస్తున్నారు. ఈ మధ్య కాలంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాత్‌రూంలో ఎలాంటి అసౌకర్యాలు లేవని డోరు తెరిస్తే ముక్కులు మూసుకోవాల్సిందేనని పార్కుకు నిత్యం వచ్చే ప్రజలు చెబుతున్నారు. అంతేకాకుండా పార్కులో నిర్మించిన ఓపెన్ జిమ్‌లో పరికరాలు అంతా నాసిరకంగా ఉండడం వల్లే విరిగిపోతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఓపెన్ జిమ్‌లో చాలా పరికరాలు విరిగిపోయాయని వాటిని అప్పటి నుంచి నేటి వరకు పట్టించుకున్న నాథుడే లేదని మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారంటూ పార్కుకు నిత్యం వచ్చే ప్రజలు ఆరోపిస్తున్నారు. పార్కు ఏర్పాటు చేసిన అనంతరం కనీసం ఏడాది పాటైనా శుభ్రంగా లేకపోతే ఎలా అంటూ అక్కడికి వచ్చేవారు గుసగుసలాడుతున్నారు. అంతేకాకుండా వాకింగ్ అనంతరం కాసేపు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన బల్లలు కూడా విరిగిపోయాయని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు తగు చర్యలు తీసుకొని నూతనంగా ఏర్పాటు చేసిన మున్సిపల్ పారఉ్కపై కాస్త శ్రద్ధ ఉంచి విరిగిపోయిన ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మతులు చేయడమా వాటి స్థానంలో ఇతర పరికరాలు అమర్చడమా వంటివి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పార్కుకు వచ్చే ప్రజలు కోరుతున్నారు.

# కొక్కోరొకో...ధరలు అధికం

- చికెన్ కొనలేం..తినలేం-కొండెక్కిన చికెన్ ధరలు
- బాయిలర్ కిలో రూ.240 - నాటుకోడి రూ.400
- ఆందోళనలో సామాన్య ప్రజలు





మదనపల్లె, జూన్ 8 ప్రభాతవార్త : చికన్ ధరలు ఆకాశానంటుతున్నాయి. సామాన్యులకు చికన్ అందుబాటులో లేకుండా పోతోంది. కొనలేం తినలేమంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బాయిలర్ చికన్ కిలో రూ.240లు ధర ఉండగా, నాటుకోడి చికన్ రూ.400లు ధర పలుకుతోంది. సాధారణంగా వేసవిలో చికన్ ధరలు తగ్గుముకం పడుతాయి. అలాంటిది ధరలు ఒక్కసారిగా పెరగడంతో సామాన్యులకు చికన్ బంగారులా ఉంటొంది. చికన్‌లో కూడా నాలుగు రకాల మాంసం ఉండడంతో చికన్ సెంటర్లలో వివిధ రకాల ధరల పట్టికను ఏర్పాటు చేశారు. స్కిన్‌లెస్ చికన్, బాయిలర్, బోన్‌లెస్, గిరిరాజా లాంటి చికన్‌లు ఉన్నాయి. వీటితో పాటు నాలుకోడి చికన్ కూడా డిమాండ్ ఉండడంతో ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. కోళ్ళ ఉత్పత్తి తక్కువుగా ఉండడం వల్లే ధరలు పెరిగాయంటూ వ్యాపారులు చెబుతున్నారు. వేసవిలో కోళ్ళ పరిశ్రమలో ఎండల తాకిడికి కోళ్ళు తూకం తగ్గడం, ఉత్పత్తి ఘననీయంగా పడిపోవడం వల్లే ధరలు ఆకాశానంటుతున్నాయి. సాదారణంగా మాంసాహారాలు చికెన్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఇక పొట్టేళ్ళు, మేకపోతుల మాంసం కూడా అధిక ధరలకే విక్రయిస్తున్నారు. కిలో మాంసం రూ.700నుంచి 750ల వరకు విక్రయిస్తున్నారు. ఆదివారం రోజు మాంసం క్రయవిక్రయాలు పట్టణాల్లో జోరుగా జరుగుతాయి. జూన్ నెల అంతా జాతర్ల నెల కావడంతో మాంసానికి ఎక్కువ డిమాండ్ ఏర్పడింది. ధరల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలంటూ పలువురు కోరుతున్నారు. కోడిగుడ్డుల ధరలు కూడా అధికంగానే ఉంటున్నాయి. కోడిగుడ్డు ధర రూ.7లకు విక్రయిస్తున్నారు. చేపలు ధరలు కూడా ఎక్కువుగానే ఉంటున్నాయి. మదనపల్లె డివిజన్ పరిసర ప్రాంతాల్లో చాపలు పెంపకం తక్కువుగా ఉండడం వల్ల ధరలు పెరిగాయంటూ వ్యాపారస్తులు చెబుతున్నారు. నెల్లూరు, చెన్నైలకు చెందిన సముద్రపు చాపలు ఇక్కడికి తీసుకొచ్చి వ్యాపారస్తులు విక్రయిస్తుంటారు. కొరమీన కిలో రూ.800నుంచి 1000ల వరకు విక్రయిస్తారు. వీటిని కొనుగోలు చేసేందుకు కూడా సామాన్యులు బెంబెలు చెందుతున్నారు. ఇక రొయ్యలు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో లేకుండాపోతున్నాయి. పట్టణంలో మాంసపు విక్రయదారులకు మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించి ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. మాంసపు ధరలు ఎక్కువుగా ఉండడం వల్ల ప్రజలు కూరగాయలు, ఆకుకూరలపై దృష్టి మళ్ళిస్తున్నారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రాయచోటి ఎమ్మెల్యే రాంప్రసాద్‌రెడ్డి

## వర్షపు నీటితో కుందూ నదిలో జలకళ



దువ్వూరు, జూన్ 08, ప్రభాతవార్త: నంద్యాల, సంజామళ, కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, చాగలమర్రి తదితర ప్రాంతాల్లో గురు, శుక్రవారాల్లో కురిసిన భారీ వర్షాలకు కుందూ నది జలకళను సంతరించుకుంది. మండలంలోని కేసీ కెనాల్ ఇడమడక సెక్షన్‌లోని రాజోలి వద్ద కుందూ నదిలో శుక్రవారం సాయంత్రం 6085 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు ఏఈ జమాల్ వలి తెలిపారు. గురువారం సాయంత్రం 7000క్యూసెక్కులు ఉండగా శుక్రవారం ఉదయం 3000కు తగ్గిందని తిరిగి సాయంత్రానికి 6085క్యూసెక్కులకు పెరిగినట్లు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం నుండి కర్నూలు, కోవెలకుంట్ల తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయని శనివారానికి మరింత జలప్రవాహం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ నీరంతా కుందూ నది ద్వారా ఆదినిమ్మాయి పల్లె నుండి సోమశీల ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రస్తుతం ఆదినిమ్మాయిపల్లె వద్ద 4200 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు తెలిపారు. కేవలం ఇది వర్షపు నీరు మాత్రమే అని రైతులు గమనించాలని పేర్కొన్నారు.

## కడప-బెంగళూరు రైలుమార్గంపై దృష్టి సారించాలి



వేంపల్లె, జూన్ 8, ప్రభాతవార్త : కడప నుండి రాయచోటి, మదనపల్లె మీదు గా బెంగళూరుకు నూతన బ్రాడ్‌గేజ్ రైలుమార్గాన్ని ఇకనైనా పూర్తి చేసేం దుకు దృష్టి సారించాలని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లా డారు. రాయలసీమ సర్వతో ముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం 2008లో ఈ రైల్వేమార్గాన్ని మం జూరు చేసిందన్నారు. కడప నుండి పెండ్లిమర్రి వరకు రైలుమార్గం పూర్త యిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో సగం నిధులతో పూర్త య్యేలా మంజూరు చేసిన ఈ పనులకు జగన్ సీఎం అయిన తరువాత నిధులు ఇవ్వ కుండా చేతులెత్తేశారన్నారు. దీంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం వెంటనే రాష్ట్ర వాటా నిధులు చెల్లించి ఈ రైలుమార్గాన్ని పూర్తి చేయించాలని ఆయన డిమాండ్‌చేశారు. రామోజీరావు మృతి పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌సి దుర్గన్న తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల 24వ తేది నుండి 26వరకు జమ్మూకాశ్మీర్‌లో ఎస్‌బికెఎఫ్ నేషనల్ గేమ్స్ పోటీలలో ఖో ఖో మరియు 1500మీటర్ల రన్నింగ్ రెండు విభాగాలలో గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు.

## గోల్డ్ మెడల్ సాధించిన శ్రీనివాస జూనియర్ కళాశాల పూర్వపు విద్యార్థి



దువ్వూరు, జూన్ 08, ప్రభాతవార్త: శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల పూర్వపు విధ్యార్థి మక్తుమ్ సాబ్ గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌సి దుర్గన్న తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల 24వ తేది నుండి 26వరకు జమ్మూకాశ్మీర్‌లో ఎస్‌బికెఎఫ్ నేషనల్ గేమ్స్ పోటీలలో ఖో ఖో రియు 1500మీటర్ల రన్నింగ్ రెండు విభాగాలలో గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు. మక్తుమ్ సాబ్ గోల్డ్ మెడల్ సాధించినందుకు కళాశాల కరస్పాండెంట్ ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ దుర్గన్నలు అభినందించారు. ఈ సంధర్భంగా కరస్పాండెంట్ తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ మా కళాశాలలో చదివి జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినందుకు అభి నందిస్తున్నట్లు తెలిపారు. ముమ్ముందు మరెన్నో పథకాలు పొందాలని తెలిపారు.

## కొనసాగుతున్న అభిమానుల సంబరాలు



ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 08, ప్రభాతవార్త: ఎమ్మెల్యేగా తమ అభిమాన నాయకుడు నంద్యాల వరదరాజుల రెడ్డి 6వ సారి విజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణంలో శనివారం కూడ సంబరాలు కొనసాగుతున్నాయి. శనివారం కార్యాలయ ఆవరణలో అభిమా నుల సంబరాలలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే సోదరుడు నంద్యాల ఆనంద భార్గవరెడ్డిని, పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లుని బలిజ సంఘీయులు మూర్తి, నరసింహులు, హరి, శ్రీనివాసులు, ఆవుల శ్రీనివాసులు, సుదర్శన్, మహేంద్ర, వైద్యులు మూర్తి, మణికంఠ, రాఘవ, కళ్యాన్ సన్మానించారు.

# వెండితెరపై వెలుగులు విరజల్లిన రామోజీ



రామోజీరావు సినిమా నిర్మాణంలో తనకంటూ ప్రత్యేకమైన ముద్రవేశారు. 1983లో ఉషాకిరణ్ మూవీస్‌ను స్థాపించి వివిధ భాషల్లో 87 సినిమాలు నిర్మించారు. ప్రేమలేఖ నవల ఆధారంగా జంధ్యాల దర్శకత్వంలో 84లో శ్రీవారికి ప్రేమలేఖ తీసి సూపర్‌హిట్ చేశారు. ఈసారి కథలను నిజజీవితంలో పాత్రల ఆధారంగా తీసుకుని మయూరి వంటి సినిమా తీసి సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఓ కాలులేని నాట్యకారిని జీవితం ఆధారంగా ఇది రూపొందించి. ఈ సినిమా జనాల్లో రెండు దశాబ్దాలపాటు నిలిచిపోయింది. అనంతరం తనకు జరిగిన అన్యాయాన్ని నిరాహారదీక్షతో పోరాడి దక్కించుకున్న కథతో మౌనపోరాటం నిర్మించారు. ఇది ఒడిసాలో జరిగిన నిజ సంఘటన ఆధారంగా తెరకెక్కించారు. ఇదంతా ఓ భాగమైతే టి.క్రిష్ణ దర్శకత్వంతో విజయశాంతి లీడ్‌రోల్‌గా ప్రతిఘటన సినిమా తీసి సినిమా చరిత్రను తిరగరాశారు. ఈ సినిమాను మొదట్లో చూస్తారోలేదోనని సందిగ్ధంలో వున్నా సమకాలీన అంశాలు, నటీనటుల అభినయంతో జాతీయ స్థాయిలో పేరుతెచ్చిపెట్టింది. ఈ సినిమాతోనే రాజశేఖర్ మరింత పాపులర్ అయ్యారు. కోట శ్రీనివాసరావు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చారు. ఇక అక్కడ నుంచి ఆయన వెనుకడుగువేయ లేదు. ఇక మారథాన్ నేపథ్యంలో అశ్వని చిత్రాన్ని రియల్ ప్లేయర్ అశ్వినీ నాచప్పతో తెరకెక్కించారు. తేజ, మనసు మమత, నేన్వేకావాలి, అమ్మ జడ్జిమెంట్, పీపుల్స్ ఎన్‌కౌంటర్, బెట్టింగ్ బాలరాజు, నచ్చావులే, నువ్విలా వంటి సినిమాలు తీశారు. జూ.ఎన్టీఆర్‌ను 'నిన్ను చూడాలనుంది'



సినిమా తీసి నటుడిగా పరిచయం చేసిన ఘటన రామోజీరావుదే. ఆ తర్వాత గోపిచంద్‌తోనూ తొలివలపు తీసి ఆయన కెరీర్‌ను శ్రీకారం చుట్టారు. అదేకాకుండా సమాజంలోని కథలను తెలుగుతోపాటు హిందీ, కన్నడ, మరాఠీ భాషల్లోనూ తిరిగి నిర్మించిన ఘనత ఉషాకిరణ్ మూవీస్‌దే. యమున, శ్రీకాంత్, ఎన్టీఆర్, చరణ్‌రాజ్, గోపిచంద్, ఉయద్‌కిరణ్, రీమాసేన్ ఇలా ఎందరినో పరిచయం చేశారు. సినిమా నిర్మాణం తర్వాత దాన్ని పంపిణీ చేసే విధంగా మయూరి డిస్ట్రిబ్యూట్ వ్యవస్థను స్థాపించారు. ఇక సినిమా షూటింగ్‌లన్నీ ఒకేచోట జరిగేలా ఫిలింసిటీని స్థాపించి వేల సినిమాలు తయారు అయ్యేలా చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తాజాగా వెబ్‌సీరిస్‌ను కూడా రూపొందించి సక్సెస్‌బాటలో పయనించారు. అయితే వీటన్నింటినీ సమన్వయంతో నిర్వహించేలా తన సిబ్బంది తయారు చేసుకుని డిసిప్లిన్‌గా చేయడంలో రామోజీరావుదే అగ్రస్థానం చెప్పక తప్పదు. కె. విజయ భాస్కర్ దర్శకత్వంలో విడుదలైన తెలుగు చిత్రం నువ్వే కావాలి. ఇందులో తరుణ్, రిచా ముఖ్యపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై రామోజీరావు నిర్మించగా, స్రవంతి రవికిషోర్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరించాడు. త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ చిత్రానికి మాటలు రాశారు. 2000లో విడుదలై సెన్సేషనల్ అయింది. అప్పటి యూత్ ఈసినిమా కోసం ఎగబడ్డారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కావడంతో చాలాచోట్ల ఈ సినిమా ధాటికి తట్టుకోలేక థియేటర్లో వేరే సినిమాలు తీసి నువ్వే కావాలి సినిమా వేయాల్సి వచ్చింది. ఇదే అప్పట్లో గొప్ప రికార్డు.



ఫారియా అబ్దుల్లా నయా లుక్

# 'అక్కినేని యువ ఎక్సలెన్సు అవార్డు'ను హీరో వరుణ్ సందేశ్ ప్రదానం

చలన చిత్ర పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్ తీసుకు రావడంలో కీలకపాత్ర వహించిన మహా నటుడు అక్కినేని నాగేశ్వరరావు అని అన్నారు ప్రముఖ సినీ నటుడు ఎం.మురళీ మోహన్. ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో, శనివారం జూబ్లీహిల్స్ ఫిలింనగర్ ఛాంబర్‌లో జరిగిన అక్కినేని శత జయంతి, అక్కినేని యువ హీరోగా ఎనభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆకృతి ఏర్పాటు చేసిన 'అక్కినేని యువ ఎక్సలెన్సు అవార్డు'ను ప్రముఖ యువ హీరో వరుణ్ సందేశ్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మురళీమోహన్ వరుణ్ సందేశ్‌కు అవార్డు ప్రదానంచేసి ప్రసంగించారు. ఎనభై సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అక్కినేని ఎన్నో అపురూపమైన పాత్రలు ధరించి తెలుగు ప్రేక్షకుల అభిమాన నటుడు అయ్యారన్నారు. కేవలం ఆయన కోసమే సృష్టించిన పాత్రలో ఎన్నో వున్నాయి అంటూ ప్రస్తుతించారు. దేవదాస్ పాత్రను చేసిన ఇతర భాషా నటులు కూడా ఆయన నటనకు నీరాజనాలు పలికిన సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆయన ఒక పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన గొప్ప వ్యక్తి అంటూ ప్రశంసించారు. సభను ప్రారంభించిన తెలంగాణ కాంగ్రెస్ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అక్కినేని తన నటనతో ఎందరికో ఆరాధ్యుడు అయ్యారన్నారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఎన్నో అత్యున్నత పురస్కారాలతో గౌరవించింది అన్నారు. ఈ సందర్భంగా వరుణ్‌సందేశ్ లాంటి యువ నటుల్ని గుర్తించి సత్కరించడం సంతోషకరం అన్నారు. ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ అక్కినేని ఒక యువ హీరోగా సినీ రంగ ప్రవేశం దినం రోజున వరుణ్ సందేశ్ లాంటి ఒక యువ హీరోకు అక్కినేని యువ పురసానకరం ఇవ్వడం ఎంతో ఔచితయంగా వుందన్నారు. అవార్డులను రూపకల్పన చేయడంలో ఆకృతికి విశేషమైన అనుభవం వుందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ ప్రసంగిస్తూ అక్కినేని, ఎన్టీఆర్ ఇద్దరు తెలుగు పరిశ్రమను అత్యున్నత స్థాయిలో నిలబెట్టిన మహానటులు అంటూ ప్రశంసించారు. వరుణ్ సందేశ్ ప్రతిస్పందన తెలియజేస్తూ "ఈ అవార్డును ఒక మహానటుడి ఆశీర్వాదంగా స్వీకరిస్తున్నాను" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి డా॥ కె.వి.కృష్ణకుమారి, జూబ్లీహిల్స్ వాసవి క్లబ్ స్థాపక అధ్యక్షుడు కొత్త వేంకటేశ్వరరావు, సినీ దర్శకుడు రాజేశ్ పాల్గొన్నారు. అక్కినేని, వరుణ్ సందేశ్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 'ఏ మాస్టర్ పీస్' టీజర్ లాంచ్

'శుక్ర', 'మాటరాని మౌనమిది' వంటి డిఫరెంట్ మూవీస్ తర్వాత దర్శకుడు సుకు పూర్వజ్ రూపొందిస్తున్న కొత్త సినిమా "ఏ మాస్టర్ పీస్". మనీష్ గిలాడ, అరవింద్ కృష్ణ, జ్యోతిపూర్వాజ్, అషురెడ్డి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ప్రతిష్టాత్మక ఫిల్మ్ ప్రొడక్షన్ స్టూడియో మెర్జ్ ఎక్స్ ఆర్‌తో కలిసి సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల, మనీష్ గిలాడ 'ఏ మాస్టర్ పీస్' సినిమాను నిర్మిసునతన్నారు. ఈ సినిమా మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ కలిసిన ఒక న్యూ కాన్సెప్ట్ సూపర్ హీరో మూవీ ఎక్స్‌పీరియన్స్‌ను తెలుగు ప్రేక్షకులకు అందించబోతోంది. హైదరాబాద్‌లో 'ఏ మాస్టర్ పీస్' సినిమా టీజర్ విడుదల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమాటోగ్రాఫర్ శివరామ్ చరణ్ మాట్లాడుతూ ఏ మాస్టర్ పీస్ సినిమాకు వర్క్ చేసే అవకాశం ఇచ్చిన దర్శకుడు సుకు పూర్వజ్‌కు థ్యాంక్స్. సినిమాటోగ్రాఫర్‌గా నా బెస్ట్ ఎఫర్ట్స్ పెట్టాను. ఈ సినిమా టాలీవుడ్‌లో ఒక అరుదైన చిత్రంగా పేరు తెచ్చుకుంటుంది" అన్నారు. నటుడు, నిర్మాత మనీష గిలాడ మాట్లాడుతూ "ముందుగా మూడ్ ఆఫ్ ది పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌కు కంగ్రాట్స్. 17 యేళ్ల తర్వాత నేను మీ ముందు ఇలా వేదిక మీద మాట్లాడుతున్నా. ఏ మాస్టర్ పీస్ సినిమాలో విలన్ నటిస్తుండటం సంతోషంగా ఉంది. విలన్ రోల్‌లో మిమ్మల్ని మెప్పిస్తాననే ఆశిస్తున్నాం" అన్నారు. దర్శకుడు సుకు పూర్వజ్ మాట్లాడుతూ మనం వరల్డ్ సినిమాలోని ఎన్నో సూపర్ హీరోల సినిమాలను చూశాం. నాకూ చాలా సూపర్ హీరోల సినిమాలు ఇష్టం. ఆ సూపర్ హీరో క్యారెక్టర్‌కు మన పురాణాల నేపథ్యాన్ని జోడిస్తే మన నేటివ్ సూపర్ హీరో ఫిల్మ్ చేయొచ్చనే ఐడియాలో ఏ మాస్టర్ పీస్ సినిమాను ప్రారంభించాను. ఇందులో మన మైథాలజీ ఉంటుంది. భాగవతంలోని జయ విజయుల నేపథ్యంలో హీరో, విలన్ క్యారెక్టర్‌ను డిజైన్ చేసాం. మైథాలజీని, సైన్స్ ఫిక్షన్‌ను కలిపేందుకు శివుడి పాత్రను సంధానంగా తీసుకున్నా. ఇది పురాణాల్లో ఉండదు. కల్పిత పాత్రగా రాసుకున్నా. ఈ జర్నీలో హీరో అరవింద్ కృష్ణ, నిర్మాత మనీష్ గిలాడ, ప్రొడ్యూసర్ సూపర్ హీరో సినిమా మరో పెద్ద హీరోను ట్రై చేయొచ్చు కదా అని కొందరు అన్నారు. నా వైఫ్ జ్యోతి పూర్వజ్ ఒక ముఖ్యమైన పాత్ర చేస్తోంది. ప్రస్తుతం క్లైమాక్స్ మినహా షూటింగ్ పూర్తయింది. ఇది ఫస్ట్ పార్ట్ మూవీ. రిలీజ్ అప్డేట్ త్వరలో వెల్లడిస్తాం" అన్నారు. నిర్మాత శ్రీకాంత్ కండ్రేగుల మాట్లాడుతూ 'ఏ మాస్టర్ పీస్' సినిమా ప్రారంభమైనపునపడు సుకు ఒక్కడే ఉన్నాడు. ఆ తర్వాత నేను ప్రాజెక్ట్‌లోకి వచ్చాను. తెలుగులో మా సినిమా బండి బ్యానర్ మీద ఒక ప్రాపర్ సూపర్ హీరో సినిమా చేయాలని ఈ ప్రాజెక్ట్ బిగిన్ చేసాం. ఈ మూవీ టీమ్ అంతా ఒక ఫ్యామిలీలా పని చేసాం. మనీష్ కోసమే గోవా నుంచి ఈ టీజర్ లాంచ్‌కు వచ్చాను" అన్నారు. హీరో అరవింద్ కృష్ణ మాట్లాడుతూ 'ఏ మాస్టర్ పీస్' సినిమా ఆఫర్ ఇచ్చే ముందే నాకు కొడుకు పుట్టాడు. నా కొడుకు సూపర్ హీరోలా ఉండాలని అనుకున్నా. మనీష్ గురించి మాట్లాడితే నేను ఎమోషనల్ అవుతాను. నాకు జీవితంలో ప్రతిసారీ వాడే సపోర్ట్ చేస్తున్నాడు. ఆత్మ విశ్వాసంతో మూవీ ఔట్‌పుట్ చూసి చెబుతున్నాను ఈ సినిమా మనం గర్వంగా చెప్పుకునే మూవీ అవుతుంది" అన్నారు. ఇందులో మనీష్ గిలాడ, అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వాజ్, స్నేహ గుప్త, అర్చనా అనంత్, జయప్రకాశ్ మొదలైనవారు నటిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: శివరామ్ చరణ్; సంగీతం:ఆశీర్వాద్; ఎడిటర్: సుకు పూర్వజ్, మనోజ్, కుమార్, బి.శివ శర్వాని; కాస్ట్యూమ్స్: ఉదయశ్రీ పూర్వజ్.



# భారతీయుడు 2 'తాతా వస్తాడే' పాట రిలీజ్

యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్, లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ బ్యానర్స్ భారీ చిత్రం 'భారతీయుడు 2' నుంచి 'తాతా వస్తాడే' అంటూ ఊపు తెప్పించే పాట విడుదల. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్ లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. ఇదివరకు విడుదల చేసిన శౌర సాంగ్ అందరికీ తెలిసిందే. ఆ పాటతో సినిమా మీద ఒక్కసారిగా అంచనాలు పెరిగాయి. చెన్నైలో ఈ మధ్యే జరిగిన ఆడియో లాంచ్ వేడుకలో చిత్ర యూనిట్ మాట్లాడిన మాటలు, అనిరుధ్ ఇచ్చిన లైవ్ పర్ఫామెన్స్ సోషల్ మీడియాలో బాగానే ట్రెండ్ అయ్యాయి. ఇప్పుడు ఈ చిత్రం నుంచి అదిరిపోయే బీట్‌రు రిలీజ్ చేశారు. మాస్‌కు కిక్కిచ్చేలా తాతా వస్తాడే.. అదరగొట్టి పోతాడే అంటూ సాగే పాటను రిలీజ్ విడేదల చేశారు. ఈ పాటలో సిద్ధార్థ్ వేసిన స్టెప్పులు బాగున్నాయి. ఇక ఈ పాట శంకర్ స్టైల్‌లో ఎంతో గ్రాండియర్‌గా కనిపిస్తోంది. వందల మంది డ్యాన్సర్లతో ఈ పాటను కంపోజ్ చేసినట్టుగా కనిపిస్తోంది. కాసర్ల శ్యామ్ సాహిత్యం, అరుణ్ కౌండిన్య గాత్రం, అనిరుధ్ బాణీ ఎంతో ఎనర్జిటిక్‌గా కనిపిస్తున్నాయి. బాబా భాస్కర్ కొరియోగ్రఫీ, కంపోజ్ చేసిన మాస్ స్టెప్పులు బాగున్నాయి. త్వరలోనే భారతీయుడు 2 ట్రైలర్ రాబోతోంది. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న ఈ క్రమంలో ప్రమోషన్స్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లేందుకు శంకర్ భారీ ప్లాన్స్ వేసినట్టుగా కనిపిస్తోంది. 'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మీ మూవీస్ సంస్థలు దక్కించున్నాయి. సోనీ మ్యూజిక్ ద్వారా 'భారతీయుడు 2' పాటలు మార్కెట్‌లోకి విడుదలవుతున్నాయి. కమల్‌హాసన్, ఎస్.జె.సూర్య, ప్రియా భవానీ శంకర్, కాజల్ అగర్వాల్, సిద్ధార్థ్, రకుల్‌ప్రీత్ సింగ్, నెడుముడి వేణు, వివేక్, కాళిదాస్ జయరాం, గుల్షన్ గ్రోవర్, సముద్రఖని, బాబీ సింహా, బ్రహ్మానందం, జాకీర్ హుస్సేన్, పియుష్ మిశ్రా, గురు సోమసుందరం, ఢిల్లీ గణేష్, జయప్రకాష్, మనోబాల, అశ్వినీ తంగరాజ్ మొదలైనవారు నటిస్తున్నారు. కథ, దర్శకత్వం: ఎస్.శంకర్, స్క్రీన్‌ప్లే:ఎస్.శంకర్, బి.జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మీ శరవణ కుమార్; మ్యూజిక్: అనిరుధ్ రవిచంద్రన్; ఎడిటింగ్:ఎ.శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: రవివర్మ; ఆర్ట్:ముత్తురాజ్; స్టంట్స్: అనల్ అరసు, అన్బరివు, రంజాన్ బులట్, పీటర్ హెయిన్స్, స్టంట్ సిల్వ; డైలాగ్ రైటర్: హనుమాన్ చౌదరి, వి.ఎఫ్.ఎక్స్; సూపర్‌వైజర్: వి.శ్రీనివాస్ మోహన్, కొరియోనరగఫీ:బాస్కో సీజర్, బాబా భాస్కర్; పాటలు: శ్రీమణి; సౌండ్ డిజైనర్: కునాల్ రాజన్; మేకప్: లెగసీ ఎఫెక్ట్–వాన్స్ హర్ట్‌వెల్– పట్టణం రషీద్; కాస్ట్యూమ్ డిజైన్: రాకీ–గవిన్ మ్యూగైల్–అమృతా రామ్–ఎస్‌బి సతీషన్–పల్లవి సింగ్.




# 21న 'కల్ట్ ఫిల్మ్ ఏ' విడుదల

ఇండస్ట్రీ ఎప్పుడూ కొత్త పుంతలు తొక్కుతూనే ఉంటుంది. అందులో భాగమే ఈ 4కే రీ రిలీజ్ ట్రెండ్. ఓల్డ్ బ్లాక్ బస్టర్ మూవీస్‌ను మరొక్కసారి హై క్వాలిటీతో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఉప్పి క్రియేషన్స్, చందు ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్లపై గ్రాండ్‌గా రీ రిలీజ్ అవుతున్న చిత్రం 'ఏ'. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర నటించిన ఈ చిత్రం ఓ ట్రెండ్. 1998లో అంటే సుమారు 26 సంవత్సరాల క్రితం విడుదలైన 'ఏ' సినిమా ఓ కల్ట్ ఫిల్మ్‌గా నిలిచింది. ఆ రోజుల్లో 100 రోజులు ప్రదర్శించడమే కాదు దాదాపు 3,4 వారాలు టికెట్లు సైతం దొరకలేదంటే ఆ సినిమా చేసిన మ్యాజిక్‌ను అర్థం చేసుకోవచ్చు. ఈ కల్ట్ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తూ వింటేజ్ రోజులను తెరపై ఆవిష్కరింపజేస్తున్నారు ప్రొడ్యూసర్ లింగం యాదవ్. చందు ఎంటర్టైన్‌మెంట్ స్థాపించి పలు చిత్రాలను నిర్మించడమే కాకుండా సినిమా అంటే ప్రేమతో రీ రిలీజ్‌లకు పూనుకున్నారు. అందులో భాగంగా హీరో ప్రభాస్ నటించిన ఛత్రపతి, యోగి చిత్రాలను 4కేలో మళ్లీ విడుదల చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు 'ఏ' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇప్పటికే కన్నడలో రీ రిలీజ్ అయిన ఈ చిత్రం అద్భుతమైన స్పందనను రాబట్టింది. ఇక జూన్ 21 ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. కన్నడ ఇండస్ట్రీలో ట్రెండ్ సెట్ చేసిన సినిమా 'ఏ'. బుద్ధిమంతులకు మాత్రమే అనేది శీర్షిక. ఈ చిత్రంలో ఉపేంద్ర సరసన చాందినీ నటించారు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ 'ఏ' సినిమా జూన్ 21న రీ రిలీజ్ చిత్రం కన్నడలోనే 1998 లోనే 20 కోట్లకు పైగా వసూల్ చేసి ఇండస్ట్రీ రికార్డు క్రియేట్ చేసింది. అంతటి కల్ట్ ఫిల్మ్ జూన్ 21న తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తుందని సినిమా ప్రియులు, ఉపేంద్ర అభిమానులు సంబరం చేసుకుంటున్నారు. ఉపేంద్ర చేసిన చిలిపి చేష్టలను తెరపై చూడాలని ఉవ్విళ్లూరుతున్నారు.



# కనుబొమలు మాయమవుతున్నాయా!



సాధారణంగా ఇన్ఫెక్షన్లు, హార్మోనుల్లో మార్పులు, థైరాయిడ్ వంటివి ఇందుకు దారితీస్తాయి. కొందరు సమయానికి ఆహారం తీసుకోక పోవడం, విపరీతంగా డైట్ చేయడం లాంటివి చేస్తుంటారు. ఆ ప్రభావం కనుబొమలపైనా పడుతుంది. ఒత్తిడి, ఆందోళన, మేకప్ ఉత్పత్తులు ఎకునకవగా వాడటం, తరచూ ఐబ్రోస్ తీయించుకోవడం వంటివీ సమస్యగా మారుతుంటాయి. గుండ్రని ప్యాచ్‌లు వస్తే అలోపేషియా ఏరియేటా అయ్యుండొచ్చు. ఇమ్యూన్‌సిస్టమ్ సరిగా పనిచేయకపోవడం వల్ల ఇది వస్తుంది. కొందరిలో రెప్పలపై ఉన్న వెంట్రుకలూ పోతాయి. దురద, చర్మం పొట్టులా రాలడం వంటివి ఉంటే ఎగ్జిమా కావొచ్చు. సొరియాసిస్, కాంటాక్ట్ డెర్మటైటిస్, సెబోరిక్ డెర్మటైటిస్ వంటివీ కారణమవొచ్చు. ముందు కనుబొమలు రాలడానికి అసలు కారణమేంటో నిపుణులను సంప్రదించి తెలుసుకోండి. మామూలుగా మినాకినసడల్ 5% ప్రామణం, కార్టికో స్టిరాయిడ్ క్రీములు వాడటం ద్వారా పరిస్థితి అదుపులోకి తెచ్చుకోవచ్చు. సమస్య పెద్దది అయితే మందులు, ఇంజెక్షన్లనూ తీసుకోవాల్సి ఉంటుంది. వీటితోపాటు మస్కారా, ఐబ్రో పెన్సిల్ వాడకాన్ని తగ్గించండి. విటమిన్లు, మినరల్స్ ఆహారం ద్వారా సమృద్ధిగా అందేలా చూసుకోవడంతోపాటు ఒత్తిడికీ దూరంగా ఉండండి. ఇన్నీ చేశాక కూడా పెరుగుదల లేకపోతే అప్పుడు ఐబ్రో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకోవచ్చు. □

# మెల్లకన్ను సరిచేయవచ్చా?




పిల్లలకు చిన్నతనంలోనే మెల్ల ఉన్న విషయాన్ని గమనిస్తే తప్పనిసరిగా డాక్టర్‌ని సంప్రదించాలి. ఐ సైట్ ఎకునకవగా ఉండి. నరకాస్ అయిన కంటి చూపు తక్కువగా ఉందా అన్న విషయాన్ని నిర్ధారించాలి. ఇలాంటి సమస్యలను 'లూజీ ఐ' అని కూడా అంటారు. ఈ సమస్య ఉన్నప్పుడు చూపు బాగా ఉన్న కన్నుని మూసేసి మెల్ల ఉన్న కన్నుని కొంచెం స్టిమ్యులేట్ చేస్తుంటారు. సాధారణంగా మెల్ల ఉన్నప్పుడు చూడడానికి ఒక కంటినే ఉపయోగిస్తుంటారు. ఉదాహరణకు కుడి వైపు కంటితో చూస్తున్నప్పుడు ఎడమవైపు కంటికి మెల్ల ఉంటుంది. ఎడమవైపు కంటితో చూసినప్పుడు కుడి వైపు కంటికి మెల్ల ఉంటుంది. ఒక వేళ రెండు కళ్లతో ఒకేసారి చూసినప్పుడు మెదడు దాన్ని 'డబుల్ విజన్'గా గుర్తించి రెండు వస్తువుల్లాగా చూపిస్తుంది. ఇలా ఒక కంటితో చూడడం వల్ల అవతలి వారికి అందవికారంగా కనిపిస్తుంటుంది. అలాగే రెండు కళ్లూ ఒకేసారి ఉపయోగించపోవడం వల్ల కొన్ని రకాల వస్తువులను సరిగా చూసే అవకాశం ఉండదు. అంటే మీరు త్రీ డైమెన్షన్‌ను చూడలేరు. ఇలాంటప్పుడు స్క్వింట్‌ని తప్పనిసరిగా కరెక్ట్ సరి చేయాల్సి అనవసరం ఉంటుంది. □

# బోలెడు లాభాలు..



**పొయ్యిమీద అన్నం ఉడుకుతోంది.** మూత తీయడానికి సమయానికి హోల్డర్ కానీ, బట్ట కానీ లేదు. గాజు సీసా మూత బిగుసుకు పోయింది. ప్రయత్నిస్తుంటే చేతికి జారిపోతుంది. వెల్లుల్లిపై పొట్టు తియాలి.



వీటన్నింటికి వేర్వేరు పరికరాలకోసం వెతక్కండి. సలికాన్ ట్రైవెట్స్ సెట్ ఒకటి ఇంట్లో ఉంటే చాలు. ఇవి వంటింట్లో ఎన్నో రకాలుగా ఉపయోగపడాయి. వీటిపై ఉండే డిజైన్ తేనెటీగలు పెట్టే హనీకాంబ్‌లా ఉంటుంది. దీంతో వేడిపాత్రల్ని పట్టుకోవచ్చు. ఇవి వేడికి కరగవు. మూతలు తీయడానికి అనుకూలంగా ఉంటాయి. వెల్లుల్లి పొట్టుని వీటితో నలిపి తీయడం తేలిక. వేర్వేరు రంగుల్లో దొరుకుతాయి కాబట్టి డైనింగ్ టేబుల్‌పైన టీకప్పులు పెట్టుకొనే కోస్టర్లుగా కూడా పనికొస్తాయి. □

# ప్రార్థనే మన ఆయుధం



'మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థనచేయుడి, ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనమని పేతురుతో చెప్పి..'(మత్తయి: 26:40), 'ప్రార్థనయందు పట్టుదల కలిగియుండిడి' (రోమా 12:12). ప్రార్థన.. ఇది మన ఊపిరిలా ఉండాలి. ప్రార్థన.. మన అత్యవసరమైనదిగా ఉండాలి. ప్రార్థన మనజీవితంలో అతిప్రాముఖ్యమైనదిగా ఉండాలి. ప్రార్థన ప్రథమంగా ఉండాలి. ప్రార్థన లేని క్రైస్తవ జీవితం వేరులేని చెట్టువలె ఉంటుంది. వేరులేని చెట్టు కేవలం కొన్ని గంటల్లోనే వాడిపోయి, ఎండిపోతుంది. చివరికి అది అగ్నిపాలు అవుతుంది. బూడిదగా మిగిలిపోతుంది. మన జీవితం కూడా ఇంతే. కాబట్టి మనమెన్ని పనుల ఒత్తిడులో ఉన్నా, ఎంతగొప్పగా దేవుడి సేవ చేస్తున్నా ప్రార్థన అనేది తప్పనిసరిగా ఉండాలి. అది అత్యవసరమైనది ఉండాలి. ప్రార్థన దేవుడికి మనకు ఉన్న అనుబంధాన్ని సూచిస్తుంది. మనం నిస్సహాయులమని, దేవుడి సాయం లేనిదే మనమేమీ చేయలేమని, కాబట్టి దేవుడే మన ప్రతి అవసరాలను తీర్చాలని ఆయనపై ఆధారపడమే ప్రార్థనకు అర్థం. ప్రార్థన మనం ఏవిషయాల్లో పాపం చేస్తున్నామో, ఎక్కడ బలహీనంగా ఉన్నామో గ్రహించేలా చేస్తుంది. తద్వారా ఆలోటుపాట్లను సరిదిద్దుకునే కృపను దేవుడు మనకు అనుగ్రహిస్తాడు. పరిశుద్ధంగా జీవించేలా చేస్తుంది. ప్రార్థన భవిష్యత్తులో పాపానికి దూరంగా ఉంచుతుంది. దేవుడిపై ఆధారపడేలా చేస్తుంది. ఇతరుల అవసరాలు మన అవసరాలుగా గుర్తించి ప్రార్థించగలం. దేశనాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్నివిభాగాల్లో పనిచేస్తున్నవారి కోసం, నిస్సహాయులు, పేదలు, రోగులు ఇలా ఒక్కటేమిటీ మన చుట్టూ ఉన్న ప్రతి అంశం గురించి ప్రార్థించాల్సిన బాధ్యత మనపై ఉంది. అందుకే మొదట మనవ్యక్తిగత జీవితంలో ప్రార్థన అనేది సరైనదిగా ఉండాలి. వ్యక్తిగతంగా దేవుడి సన్నిధిలో మన ప్రార్థనాజీవితం సరిగ్గా లేకపోతే, ఇక ఇతరుల గురించి మనం ఎలా చేయగలం? ఆశించిన జీవితాన్ని జీవించలేకపోతున్నాను అనే నిందను దేవుడిపై వేయడం ఎందుకు? దేవుడి అన్యాయస్తుడు కాడు. మనం ప్రార్థన చేస్తున్నప్పుడు దేవుడు తప్పక జవాబు ఇస్తాడు. సాయం చేస్తాడు. ఇవ్వడం దేవుడి బాధ్యత, వేడుకోవడం మన బాధ్యత. ఎప్పుడు ఇస్తాడు, ఎలా చేస్తాడు ఇవన్నీ మనకు అనవసరం. విశ్వాసంతో ప్రార్థించడమే మన కర్తవ్యం, బాధ్యత. ఇలాంటి ప్రార్థనజీవితం కలిగి ఉందాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# అమెరికాలో తొలి తెలుగు మహిళా జడ్జి

**అమ్మాయిలు చదువుకోవడానికి విదేశాలకు వెళ్లడం.. వృత్తి ఉద్యోగాల్లో స్థిరపడడం తెలిసిందే! కానీ చదివిన దానికి భిన్నంగా మరో వృత్తిని ఎంచుకుని రాణించడం కచ్చితంగా చెప్పుకోదగ్గ అంశమే. కాలిఫోర్నియా లోని శక్రమెంటో సుపీరియర్ కోర్టు జడ్జిగా నియమితులైన జయ బాడిగ ఈ ఘనత అందుకున్న తొలి తెలుగు మహిళ. తన ప్రయాణాన్ని తెలుసుకుంది..**



జయ

పుట్టింది విజయవాడలోనే అయినా పెరిగిందంతా హైదరాబాదో. నాన్న రామకృష్ణ పారిశ్రామిక వేత్త, మాజీ ఎంపి, అమ్మ ప్రేమలత. నలుగురు పిల్లల్లో నేను మూడో అమ్మాయిని. సికింద్రాబాద్‌లోని సెయింట్ ఆన్స్‌లో చదువుకున్నా. మిషనరీ స్కూల్ కావడంతో సోషల్‌సర్వీస్ కూడా చేయించేవారు. కొంత నాన్న నుంచీ నేర్చుకున్నా. అలా చిన్నప్పట్నుంచే సమాజం గురించి ఆలోచించడం అలవాటైంది. అమ్మకి నన్ను 'లా' చదివించాలని ఉండేది. కానీ నాన్నకి బయటకు పంపడం ఇష్టం లేదు. దాంతో ఉస్మానియా నుంచి పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీచేశా.

**మరి ఈ వృత్తిలోకి ఎలా...** నిజానికి ఈ వృత్తిలోకి అనుకోకుండా వచ్చా. బోస్టన్ యూనివర్సిటీ నుంచి ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ చేశాక కొన్నాళ్లు 'వీవ్ (విమెన్ ఎస్కేపింగ్ ఎ వయొలెంట్ ఎన్విరాన్‌మెంట్) అనే స్వచ్ఛంద సంస్థలో పనిచేశా. అక్కడ మహిళల సమస్యలు లోతుగా అర్థమయ్యాయి. ముఖ్యంగా మన దేశం నుంచి వచ్చిన మహిళలకి ఇక్కడి కోర్టులు, చట్టాల గురించి పెద్దగా అవగాహన ఉండదు. స్థానిక మహిళలకీ ఎన్నో సమస్యలు. పిల్లలపై లైంగిక దాడులు.. ఇవన్నీ విన్నాక నేనే లా చదివితే ఎలా ఉంటుంది? అనే ఆలోచన వచ్చింది. అలా శాంటాక్లారా విశ్వవిద్యాలయంలో లా డిగ్రీలో చేరా. మావారు ప్రవీణ్ అప్పట్లో ఇంటెల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీర్. లా చేస్తున్నప్పుడే పాప పుట్టింది. తనతో కాలిఫోర్నియా బార్ ఎగ్జామ్‌కి సిద్ధమవ్వడం కష్టమనిపించింది. అందుకే ఇండియాలో అమ్మ దగ్గర తనని వదిలి ఎగ్జామ్ రాశా. ఆ వెంటనే పాపను తెచ్చేసుకున్నా. ఇక రిజల్ట్స్.. ఆ రోజు చూడాలి నా టెన్షన్. పాపను ఒళ్లో పెట్టుకుని ల్యాప్‌ట్యాప్ తెరిచి దేవుడా దేవుడా అనుకుంటూ కూర్చున్నా. బార్ కౌన్సిల్ రిజిస్టర్‌లో నా పేరు చూసుకున్నాక హమ్మయ్య అనుకున్నా కుటుంబ సహకారం తోడవవ్వడంతో కాలిఫోర్నియాలో ఫ్యామిలీ లా నిపుణురాలిగా రాణించగలిగా. 2018 నుండి 2022 వరకూ సొంతంగా ప్రాక్టీసు చేశా. ఆపై కాలిఫోర్నియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ కేర్ సర్వీసెస్, గవర్నర్స్ ఆఫీస్ ఆఫ్ ఎమర్జెన్సీ సర్వీసెస్‌లోనూ అటార్నీగానూ చేశా. 2022 నుంచి సుపీరియర్ కోర్టు కమిషనర్‌గా పనిచేస్తున్నా.

**వృత్తిజీవితంలో సవాళ్లు !....** అన్నిచోట్లా ఉన్నట్టే ఇక్కడా లింగవివక్షతో సహా ఎన్నో సవాళ్లుంటాయి. న్యాయవాదిగా పనిచేస్తున్న తొలినాళ్లలో నాకు అమెరికన్ యాస రాదని ఎగతాళి చేసేవారు. అవేమీ పట్టించుకోకుండా.. కోర్టులో నేనేంటో నిరూపించుకున్నా. సామాన్యులు కోర్టు ఖర్చుల్ని భరించలేరు. పైగా విడాకుల కేసుల్లో పిల్లలు నలిగిపోతారు. అందుకే సాధ్యమైనంత వరకూ ఫ్యామిలీ కౌన్సెలింగ్ చేసి సర్దిచెప్పేదాన్ని. నావల్ల కొందరికైనా న్యాయం అందాలనుకునేదాన్ని.

**పిల్లల పెంపకంలో..** పనిచేసుకుంటూ, పిల్లల్ని చూసుకోవడం పెద్ద టాస్కే.. మొదట్లో అమ్మ, అత్తమ్మ సపోర్ట్ ఇచ్చారు. ఇప్పుడు పిల్లలు పెద్దయ్యారు కాబట్టి సొంతంగా చేసుకోగలుగుతున్నారు. కానీ మనవాళ్లకి ఇక్కడి బాలల చట్టాలపై అవగాహన లేక ఇబ్బందులు పడుతుంటారు. ఆ మధ్య నాకు తెలిసిన ఓ కుటుంబంలో ఏదో వేడుక.. అర్ధరాత్రి టీ చేసుకుని తాగుతున్నారు. ఈ టీ కాస్తా పొరపాటున పక్కనే ఉన్న పాప చేతిమీద ఒలికింది. మర్నాడు హాస్పిటల్‌కి తీసుకెళితే.. అంత రాత్రి వరకూ పిల్లలను ఎందుకు నిద్రపుచ్చలేదు, స్టవ్ దగ్గరకు ఎందుకు రానిచ్చారు? అంటూ పెద్ద చర్చ.. కేసు అంతేనా.. స్కూల్లో చిన్నారుల బిహేవియర్‌లో ఏ మాత్రం తేడా ఉన్నా పెద్దవాళ్లమీద నిఘా పెట్టేస్తారు.



కుటుంబంతో జయ

**మన సంస్కృతిపై మీ అభిప్రాయం..** ఎక్కడ ఉన్నా మన మూలాల్ని మరిచిపోకూడదు. అందుకే పండగలు జరుపుకోవడంతోపాటు వరలక్ష్మీ వ్రతం కూడా చేస్తుంటా. ఓసారి పూజలో పడి కేసు వాయిదా మర్చిపోయా. ఫోన్ రాగానే వెంటనే వెళ్లి.. వచ్చాక మళ్లీ పేరంటానికి హాజరయ్యా. ఓ తల్లిగా మా పిల్లలకీ మన ఆచార వ్యవహారాలు నేర్పిస్తుంటా. అలాగే వాళ్ల అవసరాలన్నీ దగ్గరుండి చూసుకుంటా. ఏ స్థాయికి వెళ్లినా కుటుంబ జీవితంలోనే కదా అసలైన ఆనందం దొరికేది!

**జడ్జి ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుంది? .....** చాలా కష్టం 2021లో అప్లై చేస్తే ఫలితాలు ఇప్పుడొచ్చాయి. అప్లికేషన్ పూర్తిచేయడానికే రెండు మూడు నెలలు పడుతుంది. ఇష్టాయిష్టాల నుంచి మొదలుపెట్టి స్కూల్, కాలేజీ డేస్ గురించీ రాయాలి. న్యాయవాదిగా ఎలాంటి కేసులు డీల్ చేశానో చెప్పాలి. కనీసం నా జీవితంలోని 75 మంది గురించి ప్రస్తావించాలి. అప్లికేషన్ పూర్తయ్యేటప్పటికి మన జీవితం తెరిచిన పుస్తకంలా అనిపిస్తుంది. ఆ వివరాలన్నీ చెక్ చేసి జ్యూడిషియల్ కమిటీకి పంపిస్తే వాళ్లు నామినేట్ చేస్తారన్నమాట. తరవాత మరో బృందం స్క్రూటినీ చేస్తుంది. అందులో మనం చెప్పిన 75మందికి మరికొందరిని చేర్చి మొత్తం 250 మందిని ప్రశ్నిస్తారు. ఆ తరవాతే ఇంటర్వ్యూ. వాళ్లలో ఏ ఒక్కరు నెగెటివ్‌గా చెప్పినా. దాని గురించి ఇంటర్వ్యూలో అడుగుతారు. వాళ్లు కన్విన్స్ అయి గవర్నర్‌కి పంపాక, ఖాళీ ఉంటే అప్పుడు మరో ఇంటర్వ్యూ. ఇంత కథ ఉంటుంది కాబట్టే.. ఆ పోస్టుకు అంత గుర్తింపు మరి. □

**చెలి చిట్కా**

బజ్జీలు కరకర లాడా లంటే శనగ పిండిని బియ్యపు పిండిని తీసుకోండి దానిలో తగిన మోతాదులో ఉప్పు కారం వేయండి. తర్వాత చిటికెడుసోడా ఉప్పు కొద్దిగా బేకింగ్ పౌడర్ కొద్దిగా బొంబాయి రవ్వ, వేడినీరు పోసి బాగా కలపాలి. ఆ మిశ్రమంలో బంగాళా దుంప అరటికాయ నేతి బీరకాయ కాలీ ఫ్లవర్ ముక్కలను ముంచి దోరగా వేయించండి. □

# టేస్టీ టెస్టీ టిక్కాలు

ఆదివారం ఇంట్లో అందరూ ఉండే టైమ్‌లో సాయంకాలం చిన్నారుల చిట్టి బొజ్జ నింపడానికి... రకరకాల స్నాక్స్ అందివ్వొచ్చు. మురుకులు, చెగోడీలు, అప్పాలు.. ఎప్పుడూ ఇవేనా అనే చిచ్చర పిడుగులకు టేస్టీ టేస్టీ వెరైటీ టిక్కాలను చేసి పెట్టండి ఇష్టంగా తింటాం..

## పనీర్‌తో..

**కావాల్సినవి :** పనీర్-200 గ్రా. పెరుగు-400 గ్రా. పసుపు-అర చెంచా, కారం-రెండు చెంచాలు, ఉప్పు- తగినంత, అల్లంవెల్లుల్లి ముద్ద, జీలకర్ర పొడి, ధనియాల పొడి- చెంచాన్నర చొప్పున,



గరంమసాలా, చాట్ మసాలా- చెంచా చొప్పున, నిమ్మకాయ-ఒకటి (రసం తీసి పెట్టుకోవాలి), కసూరీ మేథీ- చెంచా, శనగపిండి- రెండు చెంచాలు (ఇష్టమైతే), కార్న్‌ఫ్లోర్-చెంచా, క్యాప్సికమ్ (పసుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగుల్లో) కొన్ని ముక్కలు (పెద్దగా), ఉల్లిపాయ-ఒకటి (పెద్ద ముక్కలుగా), నూనె-తగినంత.

**తయారీ :** పెద్ద గిన్నెలో పెరుగు, కారం, పసుపు మిరియాల పొడి తగినంత ఉప్పు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా, చాట్ మసాలా, అల్లంవెల్లుల్లి ముద్ద, నిమ్మరసం, కసూరీ మేథీ వేసి కలపాలి. ఆ తర్వాత పదార్థాలు కలిసిపోయేలా బాగా గిలక్కొట్టాలి. దాంతో చిక్కటి క్రీమ్‌లా తయారవుతుంది. కావాలనుకుంటే శనగ పిండి కలపొచ్చు. కార్న్‌ఫ్లోర్‌నూ జత చేయాలి. బెల్‌పెప్పర్‌లను విత్తనాలను తీసేసి పెద్ద ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఉల్లిపాయలను కూడా. పెద్ద పాత్రలో కూరగాయ ముక్కలతోపాటు పన్నీర్ ముక్కలనూ జత చేయాలి. బెల్‌పెప్పర్‌లను విత్తనాలను తీసేసి పెద్ద ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఉల్లిపాయలను కూడా. పెద్ద పాత్రలో కూరగాయ ముక్కలతోపాటు పన్నీర్ ముక్కలనూ జత చేయాలి. వీటిపై మారినేట్ చేసిన ద్రవం పోసి ముక్కలకు పట్టేలా బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఓ మూడు గంటలు నాననివ్వాలి. ఆ తర్వాత పన్నీర్, క్యాప్సికమ్స్, ఉల్లిపాయ ముక్కలను స్టిక్‌కు గుచ్చాలి. పొయ్యి మీద గ్రిల్ పాన్ పెట్టి నూనె రాసి పనీర్ గుచ్చిన పుల్లలను పెట్టాలి. రెండు నిమిషాలు మూత పెడితే చక్కగా మగ్గుతాయి. ఇప్పుడు మరో వైపు తిప్పాలి. అవసరమైతే కాస్త నూనె రాయొచ్చు. అన్ని వైపులా చక్కగా కాలే వరకు తిప్పుతూ ఉండాలి. గ్రిల్ పాన్ లేనివారు సాధారణ పాన్ పై కూడా చేసుకోవచ్చు. చివరగా చక్కగా వేగిన పనీర్ టిక్కాలను ఆమ్‌చూర్ చల్లి తింటే చాలా బాగుంటాయి.

## గోబీతో..

**కావాల్సినవి :** కాలీఫ్లవర్ ముక్కలు-20, ఉప్పు- తగినంత,వేడినీళ్లు-మూడు కప్పులు.

**మారినేషన్ కోసం :** పెరుగు-అర కప్పు, కారం, కసూరీ మేథీ-చెంచా చొప్పున, పసుపు- పావు చెంచా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా- అర చెంచా చొప్పున, ఉప్పు- తగినంత, నిమ్మరసం, వేయించిన శనగపిండి-రెండు చెంచాల చొప్పున, నూనె-తగినంత, అల్లం వెల్లుల్లి ముద్ద- చెంచా.



**తయారీ :** పెద్ద గిన్నెలో కాలీఫ్లవర్ ముక్కలు, ఉప్పు, వేడినీళ్లు పోసి కలిపి అయిదు నిమిషాలు పక్కన పెట్టాలి. ఆ తర్వాత నీళ్లని పారబోసి పక్కన పెట్టాలి. మరో గిన్నెలో పెరుగు, కారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరంమసాలా, కసూరీ మేథీ, ఉప్పు, నిమ్మరసం, అల్లంవెల్లుల్లి ముద్ద,శనగపిండి.. ఇలా అన్నింటినీ ఒకదాని తర్వాత మరొకటి వేసి బాగా కలపాలి. ఆ తర్వాత కాలీఫ్లవర్ ముక్కలు, కాస్తంత నూనెను చేర్చిబాగా కలియబెట్టాలి. ఈ పూర్తి మిశ్రమాన్ని అరగంట ఫ్రిజ్‌లో పెట్టాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి రెండు చెంచాల నూనె వేసుకోవాలి. అది కాగిన తర్వాత మారినేట్ చేసి గోబీ మిశ్రమాన్ని పాన్‌లో సమంగా పరిచి మంటను మధ్యస్థంగా పెట్టి ముక్కలు పూర్తిగా ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు ఫ్రై చేయాలి. ఇప్పుడు వీటిని పొడవైన పుల్లలకు గుచ్చాలి. మరో పొయ్యి మీద గ్రిల్ పాన్ పెట్టి ఈ పుల్లలను దానిమీద పెట్టి కాస్తంత నూనె రాస్తూ అన్ని వైపులా వేగేలా చక్కగా వేయించాలి.

## మష్రూమ్‌తో..



**కావాల్సినవి :** పుట్టగొడుగులు-పది, ఉల్లిపాయ-సగం (పెద్ద ముక్కలుగా), ఆకుపచ్చ, ఎరుపు క్యాప్సికమ్-పావు ముక్క (పెదనద ముక్కలుగా) చొప్పున, గడ్డపెరుగు-అర కప్పు, శనపిండి-రెండు చెంఆచలు, పసుపు, జీలకర్ర పొడి, వాము-పావు చెంచా చొప్పున, కారం - చెంచా, అల్లం వెల్లుల్లి ముద్ద, ధనియాల పొడి, గరంమసాలా, కసూరీ మేథీ-అర చెంచా చొప్పున, నిమ్మరసం -రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, నూనె-అయిదు చెంచాలు, చాట్ మసాలా-చిటికెడు.

**తయారీ :** పుట్టగొడుగులు, కూరగాయ ముక్కలు, రోస్టింగ్ కోసం నూనె, చాట్ మసాలా తప్పించి మిగతా పదార్థాలనినంటినీ పెదనద పాత్రలో వేసి బాగా కలపాలి. చిక్కటి మిశ్రమం వచ్చేవరకు కలుపుతూ ఉండాలి. దీంట్లో పుట్టగొడుగులు, ఉల్లిపాయ, క్యాప్సికమ్ ముక్కలు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని అరగంట లేదా రాత్రంతా ఫ్రిజ్‌లో పెట్టాలి. మారినేషన్ పూర్తయిన తర్వాత పుట్టగొడుగులు క్యాప్సికమ్, ఉల్లిపాయ ముక్కలను పుల్లలకు గుచ్చాలి. పొయ్యి మీద పాన్/గ్రిల్ పాన్ పెట్టి నూనె వేసి వీటిని వేయించాలి. టిక్కాపై నూనె వేస్తూ అన్ని వైపులా దొర్లించాలి. మంటను మధ్యస్థంగా పెట్టి అన్నివైపులా బాగా కాలేలా చూడాలి. అయితే మాడకుండా జాగ్రత్త పడాలి. చివరగా చాట్ మసాలా చల్లితే మష్రూమ్ టిక్కా తినడానికి రెడీ.

## చికెన్ చీజ్‌తో...

**కావాల్సినవి :** చికెన్ బ్రెస్ట్-రెండు, మొజరెల్లా చీజ్-కప్పు, చీజ్ స్లైస్‌లు-రెండు, అల్లంవెల్లుల్లి ముద్ద, పచ్చిమిర్చి, కొత్తిమీర తురుము-రెండు చెంచాలచొప్పున, నూనె-తగినంత, నిమ్మరసం-పావు కప్పు, జాజికాయ పొడి- పావు చెంచా, జీలకర్ర-అర చెంచా, జాపత్రి-ఒకటి, యాలకులు- నాలుగు, శనగపిండి, పెరుగు-పావు కప్పు చొప్పున, సన్నగా కోసిన ఉల్లిపాయ-ఒకటి, ఉప్పు సరిపడా, గరంమసాలా-పావు చెంచా, నల్లుప్పు-చిటికెడు.



**తయారీ :** పలుచటి, వెడల్పాటిం పెద్ద చికెన్ ముక్కలను కత్తి మొనదేలిన భాగం వైపు నుంచి కాకుండా మరోవైపు నుంచి మెల్లిగా బీట్ చేయాలి. ఈ ముక్కలను ప్లేట్‌లోకి తీసుకోవాలి. వీటికి రెండు వైపులా నిమ్మరసం, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద, నూనె వేసి రాసి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద పాన్ పెట్టి అది వేడయ్యాక జాజికాయ, జీలకర్ర, జాపత్రి, యాలకుల వేసి వేయించి రోట్లో వేసి కాస్త ఉప్పు కలిపి పొడి చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ప్లేట్‌లోకి తీసుకుని అందులో శనగపిండి, సన్నగా కోసిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర తురుము, కాస్తంత ఉప్పు, నల్లుప్పు, గరంమసాలా వేసి కలపాలి. కొద్దిగా నూనె పోసి మరోసారి బాగా కలపాలి. మారినేట్ చేసి పెట్టుకుననన చికెన్ ముక్కలకు ఈ మసాలా మిశ్రమాన్ని పట్టించి నాలుగు గంటలు మరోసారి మారినేట్ చేసుకోవాలి. ఆ తర్వాత ఈ చికెన్ ముక్క మధ్యలో చీజ్ స్లైస్ పెట్టి గుండ్రంగా చుట్టి ప్లేట్‌లోకి తీసుకుని పైనుంచి ఆ తర్వాత ఈ చికెన్ ముక్క మధ్యలో చీజ్ స్లైస్ పెట్టి గుండ్రంగా చుట్టి ప్లేట్‌లోకి తీసుకుని పైనుంచి మొజరెల్లా చీజ్‌ని తురిమి వేసుకోవాలి. దీన్ని బేకింగ్ ట్రేలో పెట్టి 180 డిగ్రీల్లో దాదాపు అరగంట. బేక్ చేసుకోవాలి. అంతే రుచికరమైన చికెన్ చీజ్ టిక్కా రెడీ. అవెన్ లేనివారు మందపాటి పాన్‌ను తీసుకుని నీళ్లు పోసి దాని మీద ప్లేట్‌లో చికెన్ ముక్కలు పెట్టి మూత బిగించి వేయించుకోవాలి. ఇలా చేస్తే అరగంట తర్వాత బేస్ట్ చికెన్ టిక్కా రెడీ. □

# ఆరోగ్యానికి వేపపూత

★ ఎండిన వేపపూతను తడిలేకుండా చూసి తేనెలో వేసి ఎండలో కొన్నాళ్ళుంచి గట్టిపడిన తర్వాత ప్రతిరోజూ ఉదయాన ఒక చెంచా చొప్పున తింటే కఫదోషంపోయి జీర్ణశక్తిని కలిగించడమేకాక ఆకలిని పుట్టిస్తుంది.

★ వేపపూత బెల్లం కొంచెం ఉప్పు కారం వేసి కొద్దిగా నీరు కలిపి నూరండి. పచ్చడిగా ఆహారములో తింటే కడుపులో క్రిములో పోవడమేకాక జీర్ణశక్తిని కలిగించి ఆకలిని పుట్టిస్తుంది. □

## లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో మొక్కులు తీర్చుకున్న 20వ వార్డు కౌన్సిలర్

**బద్వేలు, జూన్ 8 ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ విజయం సాదించిన సందర్భంగా మరియు చంద్రబాబునాయుడు మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో బద్వేలు మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మి, టీడీపీ నాయకులు జివి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గోపవరం మండలంలోని స్వయంభు లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో 1016 కొబ్బరికాయలు కొట్టి మొక్కుతీర్చుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్ర బాబు ముఖ్యమంత్రి పదవి చేపట్టాలని మొక్కుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శనివారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వచ్చి టెంకాయలు కొట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మున్సిపాలిటీ అధ్యక్షు లు వెంగలరెడ్డి, మణ్యం సుధాకర్‌రెడ్డి, 19వ వార్డు ఇన్‌చార్జి మిత్తి కాయల రమణ, శివా, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## పొలిట్‌బ్యూరో సభ్యులు వాసుకు శుభాకాంక్షలు

**కడప వైద్యవిభాగం, జూన్ 8, ప్రభాతవార్త:**



తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు వాసుకు, తెదేపా కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డితో పాటు ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం కూటమి అభ్యర్థి ఆదినారాయణరెడ్డి విజయం సాధించినందుకు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు రోజుల్లో నిరంతరం ప్రజలకు సేవలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశీస్సులు కూడా అందుకోవాలని తెలిపారు.

## రక్తదాన ప్రచారం ప్రారంభం



**కడప వైద్యవిభాగం, జూన్ 8, ప్రభాతవార్త:**

జూన్ 14న రక్తదాతల దినోత్సవం సందర్భంగా కడప నగరానికి చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు రాయల్ రషీద్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ షేక్ రాయల్ కరీముల్లా రూపొందించిన రక్తదాన ప్రచార పోస్టర్లను లైఫ్ లైన్ ఆసుపత్రిలో డా.షేక్ రబ్బాని చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సభ్యులు రాయల్ కరీముల్లా దాదాపు 3 సంవత్సరాల నుంచి రక్తదానంపై ప్రచారం చేస్తూ సేవలందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్క యువత ఆరోగ్యవంతులు 3 నెలలకు ఒక సారి రక్తదానం చేసి మన కడప జిల్లాను రక్తదాతల జిల్లాగా పేరు తేవడానికి కృషి చేయాలని వారన్నారు.

## ముద్దలదొడ్డి గంగమ్మ జాతరకు శ్రీకారం



**తంబళ్లపల్లె, జూన్ 8, ప్రభాతవార్త:**

మండలం బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీ ఆరాధ్య దైవం ముద్దలదొడ్డి గంగమ్మ జాతర నిర్వహణకు శనివారం ఆలయ అర్చకులు శ్రీకారం చుట్టారు. ఈ జాతర 3 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం ఆలయంలో జాతర నిర్వహణకు ప్రధాన అర్చకులు గంగమ్మ తల్లికి ప్రత్యేక పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించి కలశ పూజ, హోమం నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు. పంచాయతీ పరిధిలోని వందలాది మంది మహిళలు అమ్మవారికి దీపారాధన అనంతరం తమ ఇండ్ల వద్ద నుంచి ఊరేగింపుగా తెచ్చిన పవిత్ర జలాలతో కుంభాభిషేకం నిర్వహించారు. ఆదివారం పంచాయతీలోని అన్ని గ్రామాల మహిళలు అమ్మవారికి తిల్లు బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. రాత్రి చాందిని బండ్ల మెరవణి, పోతులరాజు విన్యాసాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో వైభవంగా జాతర జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## నేడు గోపిదిన్నె దిగువ గిండిగంగమ్మ జాతర

**తంబళ్లపల్లె, జూన్ 8, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీ ఉప్పులూరి వాండ్లపల్లెకు సమీపంలోని గిండి గంగమ్మ జాతర ఆదివారం వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ విషయమై శనివారం గిండి గంగమ్మ విగ్రహానికి ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు సమర్పించి అనంతరం పంచాయతీలోని బళ్లాపురంపల్లె, కొత్తపల్లె, ఉప్పులూరివాండ్లపల్లె, గోపిదిన్నె దళితవాడల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి స్థానిక ప్రజలు అడుగడుగునా మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి జాతర సందర్భంగా చాందిని బండ్ల మెరువణులు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## వెలుగు ప్రత్యేక పాఠశాలలో అన్నదానం

**మదనపల్లె, జూన్ 8 ప్రభాతవార్త :**



పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాలలో శనివారం వృద్దులకు, బుద్దిమాంద్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 35వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజినేయులు మనవరాలు ఖశ్వీఐర జన్మదినం సందర్భంగా అన్నదానం నిర్వహించినట్లు వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ కౌన్సిలర్ ఆంజినేయులు మాట్లాడుతూ వెలుగు ప్రత్యేక పాఠశాలలో బుద్దిమాంధ్యులకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు సాయికుమార్, కోడలు వాణి, 33వ వార్డు కౌన్సిలర్ వెంకటరమణ, టిడిపి నాయకులు రామ్మూర్తి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## టమోటా మొక్కకు పక్షిగూడు



**రామసముద్రం, జూన్ 8 ప్రభాతవార్త :**

టమోటా మొక్కకు అరుదైన పక్షి సంతానోత్పత్తి చేసింది. ఏపుగా పెరిగిన టమోటా మొక్కకు, కట్టెకు మద్యలో పక్షి నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. ఈ పిల్లలు చూడముచ్చటగా ఉన్నాయి. ఎంతో భద్రతగా గూడును తయారు చేసి అందులో గుడ్లుపెట్టడంతో అవి పొదిగి పిల్లలుగా మారాయి. రామసముద్రం పరిధిలో ఓ రైతుకు చెందిన టమోటా పొలంలో ఈ పక్షి గూడును రైతులు గుర్తించారు.

## నల్లారి దంపతులకు మక్కా ప్రసాదం అందజేత

**పీలేరు, జూన్ 08 ప్రభాతవార్తః**



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందాలని ప్రపంచ ముస్లీంల పవిత్ర పుణ్యక్షేత్రమైన సౌదీ అరేబియా దేశంలోని మక్కాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన మైనారిటీ సోదరుడు మహమ్మద్‌రఫీ మక్కాలోని వివిధ కార్యక్రమాలలో పాల్గొని సందర్శన అనంతరం నగిరిపల్లెలోని నల్లారి దంపతులు కిషోర్‌కుమార్‌రెడ్డి ఆయన సతీమణి నల్లారి తనూజారెడ్డిలను కలిసి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. మక్కా నుంచి తీసుకువచ్చిన ప్రత్యేక ప్రసాదాలను, పవిత్రజలం (జమ్‌జమ్) వాటర్, ఖర్జూరంలను దంపతులకు అందజేశారు.

## నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సంబరాలు

**పీలేరు, జూన్ 08 ప్రభాతవార్తః**




నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇది ఉద్యోగ విజయంగా భావిస్తూ శనివారం స్థానిక టీటీడీ కళ్యాణ మండపం నందు కేకు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యా వ్యవస్థ నిర్వీర్యమైపోయింది. ప్రస్తుతం ఏర్పడనున్న నూతన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం అవుతాయని విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని , ఉద్యోగస్తులతో స్నేహ పూర్వకంగా మెలిగే ప్రభుత్వంగా భావిస్తున్నామన్నామని రాబోయే కాలంలో ఉద్యోగస్తులకు ఎటువంటి ఆర్థికపరమైనటువంటి నష్టం గానీ, ఉద్యోగపరమైనటువంటి నష్టం గానీ కలగజేయరని భావిస్తున్నామని తెలియజేశారు. విద్యావ్యవస్థలో చాలా మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది అదేవిధంగా పూర్వ వైభవాన్ని ప్రభుత్వ పాఠశాలకు తీసుకురావాలని ఈసందర్భంగా ఎన్‌టీఏ నాయకులు రెడ్డి రమేష్‌బాబు, పోతంశెట్టి రమేష్, సుధాకర్ డిమాండు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలతోపాటు నాణ్యమైన విద్యను అందించి తెలుగు మీడియం కూడా తిరిగి తీసుకురావాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సురేష్‌కుమార్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలోనే యాప్స్ రద్దుచేసి ఉపాధ్యాయులను ఒత్తిడి నుంచి కాపాడాలని తెలియజేస్తూ గత ప్రభుత్వం తీసుకున్నటువంటి 117 జీవోను రద్దుచేసి ఒకటి నుంచి ఐదు వరకు ఇక పాఠశాలలోను, 6 నుంచి 10 వరకు ఒక పాఠశాలను విద్యార్తులు ఉండే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. నాడు-నేడు వ్యవస్థలో జరిగినటువంటి అవకతవకలకు ప్రధానోపాధ్యాయులను బాధ్యులను చేయకుండా కాంట్రాక్టర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## నరసింహ స్వామికి మొక్కులు చెల్లింపు

**చాపాడు, జూన్ 08, ప్రభాతవార్త:**

మండలంలోని చిన్న వరదయ్య పల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో అహోబిలం లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో శనివారం 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఈ ఎన్నికలలో ప్రత్యర్థి శెట్టిపల్లె రఘురామిరెడ్డిపై అత్యధిక మెజార్టీతో గెలిచిన సంధర్భంగా మొక్కులు చెల్లించుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా చంద్రబాబు క్యాబినేట్‌లో మంత్రి పదవి దక్కాలని ఆకాంక్షించారు.

## చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం

**ప్రొద్దుటూరు, జూన్ 08, ప్రభాతవార్త:**

సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ కృష్ణాలయ యాదవ సేవాసమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం పాత బస్టాండ్ ఆవరణంలో అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో కొన్ని నెలలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నిరాశ్రయులకు, పాదాచారులకు ప్రజలకు, ప్రయాణీకులకు ఎంతో ఉపయోగకరంగా ఉండటం సంతోషం కలిగించిందన్నారు. భవిష్యత్తులో ఈ అన్నదాన కార్యక్రమం తనకు శక్తి ఉన్నంత మేరకు ఆయన చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ వారి ఆత్మ సంతృప్తిని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చల్లా రాజగోపాల్ మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా ప్రజాభిమానం పొందేలా భగవంతుడు శక్తి సామర్థ్యాలను కలిగించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాసయాదవ్, సీతంపల్లి రమణ, జయచంద్ర, నల్లం రవిశంకర్, ప్రసాద్, శివ, యేసునాధరెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాదాయినిగా వాసవిమాత



**వేంపల్లె, జూన్ 8, ప్రభాతవార్త ః**

వేంపల్లెలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారు విద్యాదాయినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర ఆధ్వర్యంలో అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ నేతృత్వంలో వాసవిమాతకు అభిషేకం, మంత్ర పుష్పం, మహామంగళహారతి, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వాసవిమాత ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో కూర్చోబెట్టి ప్రదక్షిణలు చేశారు. మహిళా మండలి ఆధ్వర్యంలో అమ్మవారిని విద్యాదాయినిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు




**పులివెందుల, జూన్ 8, ప్రభాతవార్త ః**

సామాజిక మాధ్యమాల వేదికగా తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సురేష్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాజకీయ వ్యక్తుల విగ్రహాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలబోమని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు అంటే ప్రజల ఆస్తులు అని, వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. వాట్సాప్ గ్రూపులలో సభ్యులు నమోదు చేసే రెచ్చగొట్టే సందేశాలు, ఫోటోలు, ఇతరత్రా వాటికి అడ్మిన్లు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

– కొండాపురం ః కొండాపురం పోలీసుస్టేషన్‌లో ఎస్సై యోగేంద్ర శనివారం వెంకయ్యకాలువ గ్రామానికి చెందిన ఇరువర్గాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయా నాయకుల వెంట తిరిగి తమ అభిమానం చాటుకోవడం సర్వసాధారణం అన్నారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన దృష్ట్యా వ్యక్తిగత ద్వేషాలకు తీసుకుని బేషజాలకు పోకుండా ప్రశాంతంగా ఉండాలని తెలిపారు. ఎటువంటి కవ్వింపులకు, ఘర్షణలకు దిగవద్దని తెలిపారు. నేరచరిత్ర కలిగి ఉంటే ఆ ప్రభావం పిల్లలపై పడుతుందని, వారి భవిష్యత్తు గురించి ఆలోచించి గొడవలకు దిగవద్దన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 8, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐ యుగంధర్, స్టేషన్ సిబ్బంది ప్రొద్దుటూరు పట్టణంలో మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ తల్లిదండ్రులను పిలిపించి మైనర్లకు బైకులు ఇవ్వరాదని కౌన్సెలింగ్ ఇచ్చి ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు ముద్దాయిలు అవుతారని హెచ్చరించి మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు.

## నీట్ ఫలితాల్లో అవకతవకలపై దర్యాప్తు చేపట్టాలి

**సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలి : ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమత తేజ**

**పీలేరు, జూన్ 08 ప్రభాతవార్తః**



నీట్ ఫలితాల్లో అవకతవకలు జరిగాయంటూ వస్తున్న ఆరోపణలపై వెంటనే దర్యాప్తు చేపట్టాలని ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమత తేజ డిమాండు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన ఆరుగురికి 720కి 720 మార్కులు రావడం అనుమానాలకు తావిస్తోందన్నారు. తొలుత ప్రశ్నాపత్రం లీకైందని ఇప్పుడు ఫలితాల్లో స్కామ్ జరిగిందని ఆరోపించారు. ఈఅనుమానాలను నివత్తి చేసే బాధ్యత కేంద్రం పై ఉందన్నారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఎన్‌ఎస్‌యుఐ డిమాండు చేస్తోందని తెలిపారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రజలు ప్రశాంతంగా ఉండాలి

**దువ్వూరు, జూన్ 08, ప్రభాతవార్త:**

ఎన్నికలలో గెలుపు ఓటములు సహజం అని వాటిని సమస్యలు చేసుకోకుండా ప్రశాంతంగా జీవించాలని దువ్వూరు ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో శాంతి కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికలు అయిపోయాయని ఇక పండుగలు వస్తున్నాయని వాటిని కూడ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, వ్యవసాయ పనులు చేసుకుంటూ పిల్లలను బాగా చదివించుకోవాలని తెలిపారు. ఘర్షణలకు పాల్పడితే నష్టపోయేది మీరేనని కేసులు నమోదు చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు. అటువంటి వాటి జోలికి పోకుండా అందరూ సామరస్యంగా మెలగాలని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో పీస్ కమిటీ మీటింగ్

**గ్రామాలలో అందరు శాంతిభద్రతలు నెలకొల్పేలా నడుచుకోవాలి**

**మైదుకూరు రూరల్,జూన్ 8,ప్రభాతవార్త:**



కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ డి పి ఓ మైదుకూరు ఆధ్వర్యంలో పీస్ కమిటీ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఒనిపెంట గ్రామంలో పీస్ కమిటీ కార్యక్రమం ఏర్పాటు చేసి ఎన్నికల ఫలితాల అనంతరం ఎటువంటి వ్యక్తిగత, పార్టీ పరమైన గొడవలు చేసుకోకూడదని,అందరూ శాంతి భద్రతలు నెలకొల్పేలా చూడాలని,ఏ గ్రామంలో కూడా ఎటువంటి అఘాయిత్యాలు చేసుకోరాదని పెద్ద మనుషులకు చెప్పడం జరిగినది.గవర్నమెంట్ ప్రాపర్టీస్ గాని ద్వంశమయ్యే విధంగా చేయకుండా చూసుకోవలసిన బాధ్యత పెద్ద మనుషులుగా మీదే అని వారికి వివరించడం జరిగింది.గ్రామాలలో ఎటువంటి సమస్యలు లేకుండా ఉండాలని గ్రామ పీస్ కమిటీ సభ్యులకు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైదుకూరు పోలీస్ వారు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన శ్రీనివాస జూనియర్ కళాశాల పూర్వపు విధ్యార్ధి

**దువ్వూరు, జూన్ 08, ప్రభాతవార్త:**

శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల పూర్వపు విద్యార్థి మక్తుమ్ సాబ్ గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌సి దుర్గన్న తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల 24వ తేది నుండి 26వరకు జమ్మూకాశ్వీర్‌లో ఎస్‌బికెఎఫ్ నేషనల్ గేమ్స్ పోటీలలో ఖో ఖో రియు 1500మీటర్ల రన్నింగ్ రెండు విభాగాలలో గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు. మక్తుమ్ సాబ్ గోల్డ్ మెడల్ సాధించినందుకు కళాశాల కరస్పాండెంట్ ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ దుర్గన్నలు అభినందించారు. ఈ సంధర్భంగా కరస్పాండెంట్ తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ మా కళాశాలలో చదివి జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇంకా పోటీలలో పాల్గొని మరెన్నో పథకాలు పొందాలని తెలిపారు.

## కక్షలు, కార్పన్యాల జోలికి వెలితే కఠిన చర్యలు

**ముద్దనూరు, జూన్ 08, ప్రభాతవార్త:**

ఎన్నికలు పూర్తయిన నేపధ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ జీవించాలని అలా కాకుండా కక్షలు, కార్పన్యాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ దస్తగిరి హెచ్చరించారు. స్థానిక ముద్దనూరు పోలీస్‌స్టేషన్ నందు శనివారం నాడు పీస్ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇరుపక్షాలు రాజకీయ విభేధాలను విస్మరించి ప్రతి ఒక్కరూ కలసి మెలిసి జీవించాలని సూచించారు. అలాగే ముద్దనూరు మండలం పరిధిలోని గ్రామాల్లో తమ ఆధిపత్యం కోసం మరో వర్గంపై దాడులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారైన కఠినంగా శిక్షిస్తామన్నారు. కక్షలకు పాల్పడటం వల్ల అనవసరమైన కేసులు, కోర్టులకు తిరగడంతో కుటుంబ ప్రశాంతతను కోల్పోవడంతో పాటు ఆర్థికంగా అన్ని విధాల నష్టపోతారని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రశాంత జీవితాన్ని గడపాలని సూచించారు. ఏమైన సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తేవాలన్నారు. ఈ సమావేశంలో గ్రామ పీస్ కమిటి సభ్యులు మరియు ఎస్ఐ మైనుద్దీన్, ఏఎస్ఐ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల వ్యాపారంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి

**యంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం డిమాండ్**

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 08, ప్రభాతవార్త:**

దేశంలో, రాష్ట్రంలో నకిలీ విత్తనాల వ్యాపారస్థులు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మోసం చేయడం ఎక్కువగా తయారైందని, నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి చేతికి పంట రాకపోగా, పెట్టిన పెట్టుబడులు రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఉందని యంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం అన్నారు. ప్రస్తుతం నైరుతీ రుతుపవణాల రాకతో ఖరీఫ్‌లో రైతులు పంటటు వెయ్యడానికి సిద్ధమౌతున్న తరుణంలో మార్కెట్‌లో నకిలీ విత్తనాలు రావడం ఎక్కువయ్యాయని, కొన్నింటిని అధికారులు పట్టుకుంటున్న కొంతమంది వ్యాపారస్థులు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్ముతున్నారన్నారు. దీంతో పంట చేతికి రాకపోవడంతో ఆర్థికంగా దివాళా తీసి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వ్యవసాయ అధికారులు ముందు జాగ్రత్తగా నకిలీ విత్తనాల వ్యాపారస్థులపై భరతం పట్టాలని యంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం డిమాండ్ చేశారు. అలాగే నకిలీ విత్తనాల వల్ల ఆర్థికంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే జవాబుదారిగా ఉండి వారికి పూర్తి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని, ఇలాంటి వ్యాపారస్థుల షాపుల పర్మిషన్ రద్దు చేసి వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

**గాలివీడు, జూన్ 8(ప్రభాతవార్త):**



శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని బోరెడ్డిగారిపల్లె, నూలివీడు, గాలివీడు, గోరాన్‌చెరువు గ్రామాల్లో బీఎస్‌ఎఫ్ భద్రత దళాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఫలితాల దృష్ట్యా గ్రామాల్లో దూషణలు, పరస్పర దాడులకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. గెలుపోటములు సమానంగా స్వీకరించాలని, గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి అందరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

## టీడీపీ విజయంతో శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**గాలివీడు, జూన్ 8(ప్రభాతవార్త):**



తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక పెద్దూరు బ్రాహ్మణవీధి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పలువురు టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయదారులు శ్రీకాంత్‌రెడ్డి దంపతుల చేతుల మీదుగా అర్చకులు ఆనంద్ ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష అలంకరణ, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విజయం సాధించడంతో పాటు రాష్ట్రంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేడెం లక్ష్మయ్య, టీడీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, సుబ్బారెడ్డి, చెన్నయ్య, గుణ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుడిపాడు శివాలయంలో హోమం

**కమలాపురం, జూన్ 8, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గ్రామంలో ఏప్రిల్ 26, 27, 28 తేదీల్లో శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన జరిగింది. శనివారం 41 రోజులు పూర్తయిన సందర్భంగా శివాలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు తతీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు త్రివిక్రమాచార్యులు పాల్గొన్నారు.

## అంజన్నకు మొక్కు తీర్చుకున్న టీడీపీ అభిమాని

**సంబేపల్లె, జూన్ 8, ప్రభాతవార్త:**

సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గెలవడంతో రాముడి అభిమాని పోరుమల్లు గుట్టపల్లి ఆంజనేయస్వామికి 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. శనివారం టీడీపీ నాయకు లతో పెరుమల్లు వెళ్లి తన మొకులు చెల్లించుకున్నారు. టీడీ పీ నాయకులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాగేశ్వర్ నాయుడు, ప్రభాకర్‌నాయుడు, రేపన శివప్రసాద్, ఎంపీటీసీ రామ రాజ్, నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.